కొడుకు నేర్పిన పాఠం

ఒక గ్రామంలో ఒక వడ్రంగి ఉండేవాడు. అతనితో ఒక వృద్ధ తండ్రి మరియు కొడుకు రాము ఉండేవారు. ఆ వడ్రంగి అతని తండ్రి పట్ల అనుచితంగా ప్రవర్తించే వాడు.

ఒకరోజు అతని తండ్రి మట్టి పాత్రలో తింటూ ఉండగా, ఆ మట్టి పళ్లెం కింద పడి పగిలిపోయింది.

ఆ వడ్రంగికి చాలా కోపం వచ్చి, అతని తండ్రిని కొట్టాడు. అది చూసి రాముకి బాధ కలిగింది. మరుసటి రోజు రాము, తన తండ్రి పనిముట్లతో ఒక చెక్క పళ్లెం తయారుచేయసాగడు.

అది చూసిన వడ్రంగి, రాముతో- "ఏం చేస్తున్నావు రాము?" అని అడిగాడు.అప్పుడు రాము, "నేను నీకోసం ఒక పగిలిపోని పళ్లెంను చేస్తున్నాను.మీకు ముసలితనం వచ్చినపుడు ఇస్తాను" అని అన్నాడు.

రాము మాటలు విన్న వడ్రంగికి కనువిప్పు కలిగి, ఆ రోజు నుండి తన తండ్రి పట్ల దయతో ఉండసాగడు.

కథలోని నీతి:- పెద్దలను గౌరవించాలి.

www.msbadi.com

LIVEWORKSHEETS